94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

'MEDIA IMPACT ON PRESENT DAY EDUCATION'
పై టాపిక్‌తో త్వరలో మీముందుకు 'రాజధాని వార్తలు' 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక రానుంది. ఈ సంచికలో భాగస్వామ్యం అయ్యేందుకు సంప్రదించండి.
బోస్ : 94406 62699,
రాజ్ : 98480 89624,
కె.ఆర్ : 92477 28864

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

EKALAVYA IAS ACADEMY
www.ekalavyaias.com, ekalavya IAS App
An Academy Initiated by 13 years experienced Civil Services Exam Academician Mr. Vijay Kumar Reddy Sir,
( Also, he has been one of the creators and Founders of Civil Services Hub from 2014. He wants to make every student a Ranker from EKALAVYA IAS ACADEMY
Degree + IAS (50 students)
3 years Integrated Program
After Degree - 1 year (Morning Batch) During Degree - 2yrs (Evening Batch)
Free Awareness Program on Civil Services (IAS)
DEMO on June 24th Sunday (10 AM & 5 PM)
Top/Efficient faculty from Delhi
Own National Level Publication/Books
Caring Hostel Facility.
ERP system - Daily student information update.
RANK Assurance Oriented Program
Beside Nagarjuna Hospital,Kanuru, VIJAYAWADA. Ph: 6300181832

అమరావతి సంపుటి : 5 సంచిక : 4, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 11 - ఆదివారం 17 నవంబర్, 2019
Amaravati Volume : 5 Issue : 4, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 11- Sunday 17 November, 2019

# వివాదాస్పద స్థలం హిందువులదే : సుప్రీంకోర్టు

- వివాదాస్పద స్థలాన్ని విభజించబోం
- ముస్లింలకు అయోధ్యలోనే మరోచోట 5 ఎకరాలు కేటాయించాలని ఆదేశాలు
- శాంతియుతంగా ఉండండి: మోడీ

**రాజధాని వార్తలు, డెస్క్ :** ఏడు దశాబ్దాలుగా సుప్రీంకోర్టులో కొనసాగుతున్న వివాదాస్పద అయోధ్య కేసులో తుది తీర్పును శనివారం ఉదయం 10.30 సుప్రీంకోర్టు వెలువరించింది. బాబ్రీ మసీదులోని వివాదాస్పద 2.77 ఎకరాల భూమి హిందువులకే చెందుతుందని స్పష్టం చేస్తూ,ముస్లింలకు ప్రత్యామ్నాయంగా మరో చోట స్థలాన్ని కేటాయించాలంటూ సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ వివాదాస్పద స్థలాన్ని రామజన్మభూమి న్యాస్‌కు అప్పగించింది. మూడు నెలల్లో అయోధ్య ట్రస్టును ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయోధ్యలో ఐదు ఎకరాల ప్రత్యామ్నాయ స్థలాన్ని సున్నీ వక్ఫ్‌బోర్డుకు కేటాయించాలని పేర్కొంది. అంతకుముందు వివాదాస్పద భూమి తమదేనంటూ దాఖలైన షియా బోర్డు పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మసీదును బాబర్ నిర్మించాడనే దానిని మేం సమర్థిస్తున్నట్లు న్యాయస్థానం పేర్కొంటూ, ప్రజల విశ్వాసాలను, నమ్మకాల్ని గౌరవిస్తున్నామని తెలిపింది. తీర్పు కాపీ చదివేందుకు అరగంట సమయం పట్టింది. మరోవైపు నిర్మోహి అఖాడా పిటిషన్‌ను కూడా ధర్మాసనం కొట్టివేస్తూ, హక్కుల విషయంలో నిర్మోహ అఖాడా వాదన కూడా సరిగా లేదని పేర్కొంది. దీంతో పాటు అక్కడ దేవాలయాన్ని కూడా ధ్వంసం చేశారనడానికి పురావస్తు శాఖ ఆధారాల్లేవంది న్యాయస్థానం. ముస్లింలకు అయోధ్యలోనే మరో చోట మూడు నెలల్లో 5 ఎకరాల స్థలం కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా గట్టి భద్రతలను చేపట్టారు. మరీ ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

### పురావస్తుశాఖ ఆధారాలు

భారత పురావస్తు శాఖ ఇచ్చిన నివేదిక సుప్రీంకోర్టు తీర్పులో కీలకమైంది. అయోధ్యలో ఖాళీ స్థలంలో బాబ్రీ మసీదు నిర్మించలేదని పురావస్తు విభాగం నివేదికలు చెబుతున్నాయని , వివాదాస్పద స్థలంలోని నిర్మాణాలకు ఇస్లామ్ మూలాలు లేవని తెలిపింది కోర్టు పేర్కొంది. అలహాబాద్ తీర్పు సమయంలో ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం చేసిన ధర్మాసనం శ్రీరాముడి జన్మస్థానం అయోధ్య అన్న హిందువుల విశ్వాసం వివాదరహితం అని పేర్కొంది. అందుకు ఆధారాలున్నాయని పేర్కొంది. గతంలో అలహాబాదు కోర్టులో తీర్పు ఇచ్చిన సమయంలో త్రిసభ్య ధర్మాసనం పేర్కొన్న వ్యాఖ్యలనే మరోసారి సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నాడు తీర్పు సమయంలో కూడా రామ జన్మ భూమి రాముడిదే అని చెప్పింది ధర్మాసనం. కాకుంటే మూడు భాగాలు చేసి హిందువులు, ముస్లింలు పంచుకోవాలని సూచించింది. అలహాబాద్ హైకోర్టులో అయోధ్య వివాదం పై త్రిసభ్య ధర్మాసనం చేసిన వ్యాఖ్యలను గమనిస్తే జస్టిస్ డి వి శర్మ వివాదాస్పద స్థలంలో రాముడి జన్మ స్థానం అని పేర్కొన్నారు. ఇక అక్కడ బాబర్ ఇస్లామిక్ సాంప్రదాయాలకు విరుద్ధంగా ఒక నిర్మాణాన్ని చేసినట్లుగా, ఆ నిర్మాణానికి మసీదు లక్షణాలు లేవని ఆయన పేర్కొన్నారు. జస్టిస్ సుధీర్ అగర్వాల్ హిందువుల విశ్వాసం ప్రకారం అది రామజన్మభూమి అని, అక్కడ మసీదుని ఎవరు ఎప్పుడు నిర్మించారు రుజువు కాలేదని పేర్కొన్నారు. జస్టిస్ ఎస్ యు ఖాన్ మసీదు నిర్మాణం కోసం ఏ గుడిని కూలగొట్ట లేదని చాలా కాలంగా పడి ఉన్న ఆలయ శిథిలాల మీద మసీదును నిర్మించారని పేర్కొన్నారు. 1857కు ముందు నుంచే ఈ ప్రాంతాన్ని హిందువుల సందర్శించారనేందుకు అధారలున్నాయన్న సుప్రీం ధర్మాసనం సైతం ఇదే తరహా వ్యాఖ్యలు చేసింది. రామజన్మ భూమి న్యాయపరమైన వ్యక్తి కాకపోవచ్చు కానీ ఇక్కడ రాముడే కక్షిదారుడు అంటూ పేర్కొంది. స్థలం తమ ఆధీనంలో ఉందని సున్నీ వక్ఫ్ బోర్డు నిరూపించలేకపోయిందని అలాంటి ఆధారాలు ఏమీ లేవని సుప్రీం ధర్మాసనం చెప్పింది. 1857కు ముందు నుంచే ఈ ప్రాంతాన్ని హిందువుల సందర్శించారనేందుకు ఆధారాలున్నాయన్నది. వివాదాస్పద స్థలంలో ఆలయం ఉండేదని 2003లో భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) నివేదిక కూడా ఇచ్చిందని తెలియజేసింది. మొత్తానికి భారత పురావస్తు శాఖ అందించిన నివేదిక ఆధారంగా చేసుకుని సుప్రీం ధర్మాసనం తీర్పును వెలువరించింది. సున్నీ, షియా వక్ఫ్‌బోర్డులు కచ్చితంగా ఆధారాలు సమర్పించ లేకపోవడంతో వారి పిటిషన్‌లను కొట్టి వేసి రామజన్మభూమి రాముడి దే అని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చింది .


### తీర్పుపై మోడీ స్పందన

అయోధ్యపై సుప్రీంకోర్టు తీర్పు మీద ప్రధాని మోడీ స్పందించారు. కోర్టు తీర్పు ఒకరికి అనుకూలం, మరొకరికి వ్యతిరేకంగా చూడకూడదన్నారు. 'రామభక్తి.. రహీమ్ భక్తి ఏదైనా కావొచ్చు. ఇది భారతభక్తి చూపించాల్సిన సమయం.' అని ప్రధాని అన్నారు.

### సంయమనం పాటించండి : ఏపీ సీఎం జగన్

అయోధ్యలో వివాదాస్పద స్థలంపై సుప్రీంకోర్టు తీర్పు తరువాత "ప్రజలందరుకూడా సంయమనం పాటించి శాంతి భద్రతలకు సహకరించమని విజ్ఞప్తిచేస్తున్నాను" అంటూ ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి పిలుపునిచ్చారు "అయోధ్యలో నిర్మాణంపై తీర్పునకు కట్టుబడి ఉంటామని ఇరుపక్షాలూ సుప్రీంకోర్టుకు తెలియజేసినమీదటే ఈ విషయంలో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువడింది. ఇటువంటి పరిస్థితుల్లో మతసామరస్యానికి భంగం కలిగించేలా, రెచ్చగొట్టేలా ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని అన్ని వర్గాలకూ విజ్ఞప్తిచేస్తున్నాను." అని ఆయన ట్వీట్ చేశారు.

# రాజ్యాంగ ధర్మాసనంలోని న్యాయమూర్తులు



### రాజ్యాంగ ధర్మాసనంలోని న్యాయమూర్తులు

అయోధ్య భూ వివాదం కేసులో సుప్రీంకోర్టు అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం శనివారం ఉదయం 10.30 గంటలకు తీర్పు వెలువరించింది. సుదీర్ఘ కాలం విచారణ సాగిన ఈ కేసులో తీర్పు చెప్పనున్న ధర్మాసనానికి భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయి నేతృత్వం వహిస్తున్నారు. ఇందులో జస్టిస్‌లు శరద్ అరవింద్ బాబ్డే, అశోక్ భూషణ్, డీవై చంద్రచూడ్, ఎస్.అబ్దుల్ నజీర్ సభ్యులుగా ఉన్నారు.

### రంజన్ గొగోయ్
### భారత ప్రధాన న్యాయమూర్తి

ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నవంబర్ 17న పదవీ విరమణ చేసే లోపు అత్యంత ముఖ్యమైన చాలా కేసుల్లో తీర్పులు ఇచ్చే పనిలో ఉన్నారు.

గొగోయ్ తన పదవీకాలంలో ఎన్నో కీలక తీర్పులు ఇచ్చారు. వీటిలో బాలీవుడ్ ప్రముఖుడు అమితాబ్ బచ్చన్ ప్రమేయం ఉన్న టాక్స్ అసెస్‌మెంట్, అసోంలోని ఎన్ఆర్సీ(జాతీయ పౌరసత్వ నమోదు) కేసులు ఉన్నాయి. 2012 బాంబే హైకోర్టు ఒక పాపులర్ టీవీ క్విజ్ షో ద్వారా అమితాబ్ బచ్చన్ సంపాదించిన ఆదాయాన్ని తిరిగి అంచనా వేయడానికి ఇన్‌కం టాక్స్ కమిషనర్‌కు ఇచ్చిన అధికారాలను 2016 మేలో జస్టిస్ గొగోయ్, జస్టిస్ ప్రఫుల్ల

- మిగతా 2 లో

# చారిత్రక సంపద

**రాజధాని వార్తలు, డెస్క్ : అభివృద్ధి చెందిన దేశంగా చెప్పకుంటున్న అమెరికాలో ఒక్క చారిత్రక కట్టడం లేదు. మిగతా దేశాలు చారిత్రక నేపథ్యం ఉందని భావిస్తున్న ప్రతి రాయి, రప్పను కూడా ఎంతో భద్రంగా దాచుకుంటున్నాయి. కాని అడుగడుగునా మన సాంస్కృతిక జీవనానికి అద్దం పట్టే, చారిత్రక సంపదను ఇగోలతో చేజేతులా నాశనం చేసుకోవడాన్ని భావిభారత తరాలు క్షమిస్తాయా ?** బాబ్రీ మసీదు ఆర్కిటెక్చర్, (వాస్తు శైలి) అక్కడ వాడిన ఇసుక, ఇటుక, సౌండ్ (ధ్వనితరంగాల వ్యవస్థ) సిస్టమ్ ప్రత్యేకమైనవి. ఈ మసీదు మూడు గోపురాలతో కూడిన పెద్ద నిర్మాణం. ఇవి పరస్పరం సమాంతర దిశలలో ఉంటాయి. దీనికి అతిపెద్ద కేంద్రీయ చావడి అనుసంధానమై ఉంటుంది. ఈ చావడిలో ఉన్న లోతుబావి చల్లటి, కమ్మటి నీళ్లకు పేరుపొందింది. బాబర్ ఆదేశానుసారం సైన్యాధిపతి మీర్ బాకి ఈ

- మిగతా 2 లో

# ఉగాది రోజున 25 లక్షల మందికి ఇళ్ల పట్టాలు




**రెవెన్యూ అధికారులతో ఇన్‌చార్జి సీఎస్ నీరబ్‌కుమార్**

**రాజధాని వార్తలు, అమరావతి :** ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు సమకూర్చే లక్ష్యంలో భాగంగా వచ్చే ఉగాది రోజున 25 లక్షల మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ దస్తావేజులతో కూడిన పట్టాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని సీసీఎల్ఏ, ప్రభుత్వ ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వెల్లడించారు. ఈ అంశంపై శుక్రవారం సచివాలయం నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

ఈ కార్యక్రమం కోసం గ్రామాల వారీగా ప్రభుత్వ భూములు, లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. **జిల్లాల నుంచి అందిన సమాచారం మేరకు ఇప్పటివరకూ 22 లక్షల వరకూ లబ్ధిదారుల గుర్తింపు పూర్తయ్యిందని, మిగిలిన లబ్ధిదారుల గుర్తింపును త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.** మొదటగా ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి, ఇళ్ల స్థలాలుగా ఇచ్చేందుకు అనువుగా ఉన్న భూములేమిటనేది గుర్తించాలన్నారు.

లిటిగేషన్‌లో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి కోర్టుకు అఫిడవిట్ సమర్పించి ఆ భూములను కూడా ఇళ్ల పట్టాలుగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే గుర్తించిన భూములన్నీ గ్రామాల వారీ మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాలను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో టిడ్కో నిర్మిస్తున్న ఇళ్ల లబ్ధిదారుల వివరాలను, వివిధ పట్టణాభివృద్ధి సంస్థల వద్ద ఇళ్ల స్థలాలకు ఉద్దేశించిన భూముల వివరాలను కూడా సేకరించాలని కోరారు.

రెవెన్యూ శాఖ కార్యదర్శి ఉషారాణి మాట్లాడుతూ ఇళ్ళ స్థలాలకై ప్రభుత్వ భూముల గుర్తింపులో భాగంగా గతంలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా కేటాయించిన భూములను, భూదాన భూముల స్థితిగతులను కూడా తెలుసుకోవాలన్నారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక కమిషనర్ హరినారాయణ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం ఇప్పటివరకూ 23,180 ఎకరాల భూమిని గుర్తించామని, ఇంకా అవసరమైన భూమిని త్వరగా గుర్తించాలన్నారు.



రాజధాని వార్తలు కలం

# ఈ తీర్పు ఊహించిందే..

రామమందిర వివాదాస్పద భూముల విషయంలో తీర్పు దేశ ప్రజలు ముందుగానే ఊహించారు. అందుకు కారణం లేకపోలేదు. అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఎలా వెలువడినా అందరూ ఆహ్వానించాలని, శాంతి భద్రతలకు విఘాతం కల్గించరాదని, సాక్షాత్తూ, ప్రధాని మోడీ, ఆపై ఆర్ఎస్ఎస్ జాతీయ అధ్యక్షుడు మోహన్ భగవత్ ఉపదేశించడం మరీ ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ వర్గాలు ఇందుకు సంబంధించి ఎటువంటి వివాదాస్పద ప్రకటనలు చేయలేదంటే అందుకు కారణం సుప్రీంకోర్టు రామజన్మభూమికి అనుకూలంగా తీర్పు రాబోతుందని దేశప్రజలు ముందుగానే పసిగట్టారు. బీజేపీ అగ్రజుడు ఎల్‌కే అద్వానీ ఆధ్వర్యంలో 1992 డిసెంబరు 6న బాబ్రీ విధ్వంసం జరిగిన నాటి నుంచి ముస్లింలు నష్టపోతూనే ఉన్నారు. అయితే అప్పుడు చాలా మంది ముస్లింలు ఆ చర్యకు వ్యతిరేకంగా విజృంభించినప్పటికీ, 2002లో గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ మూడు నెలలపాటు కొనసాగించిన ఊచకోతతో వారు బీతావహులయ్యారు. ఇప్పటికే గోవధ పేరుతో ప్రతిరోజూ దేశంలో ఏదో ఒక మూల దళితులు, మైనార్టీలపై మూక దాడులు జరుగుతూనే ఉన్నాయి. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఈ ఘటనలు మరింతగా ఉన్నాయని జాతీయ నేర నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ తీర్పుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టి కష్టాల కొలిమిలో మగ్గిపోలేక ముస్లింలు మిన్నకుండిపోయారనడంలో సందేహం లేదు. అదే సమయంలో కోర్టు తీర్పు ఎలా ఉన్నా ఆహ్వానిస్తామని ఇంతకు ముందే రెండు వర్గాలు ఒప్పందానికి వచ్చిన క్రమంలో తీర్పు వ్యతిరేక గళాలు చాలా వరకు తగ్గిపోయాయి.

అయోధ్యలో పురావస్తు శాఖ జరిపిన తవ్వకాల్లో బయల్పడిన వస్తువులు జైన మతానికి చెందినవిగా గుర్తించారు. అసలు విషయానికి వస్తే ఆసేతు హిమాచలం వరకు బౌద్ధారామాలను, బౌద్ధస్తూపాలను విధ్వంసం చేసి శివాలయాలను నిర్మించారనే విషయం బోధపడుతుంది. వాస్తవానికి రాముడు, కృష్ణుడు,జీసస్, మహ్మద్ ప్రవక్తలు ఎవరూ ఇక్కడ పుట్టలేదని చరిత్రకారులు ఘోషిస్తున్నారు. ఇది బుద్ధుడు పుట్టిన అఖండ భారతావనని ప్రజలు ఎన్నడో మర్చిపోయారు.

నానాటికి పెరుగుతున్న నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం, యువతలో నిరాశా, తగ్గుతున్న జీడీపీ, పెరుగుతున్న అసమానత్వాన్ని నిరోధించేందుకు ఏ చర్యలూ చేపట్టని కేంద్ర ప్రభుత్వం ఇలాంటి తీర్పులతో కాలం వెళ్లదీస్తోంది. పై విషయాలపై ఎవరైనా ప్రశ్నించినా, ప్రధానికి లేఖలు రాసినా, వారిని దేశద్రోహులుగా ముద్రిస్తూ కేసులు వేస్తూ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. స్వాతంత్ర్యానంతరం దేశం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, కుల, మతపరంగా ఇంతటి విపత్కర పరిస్థితులను మాత్రం ఎన్నడూ చవిచూడలేదు. రామజన్మభూమి అంశం ఒక కొలిక్కి వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు మోడీ ప్రభుత్వం ముందుకొస్తుందని ఆశిద్దాం.

కనకపు సింహాసనమున
శునకము గూర్చుండ బెట్టి శుభలగ్నమునన్
దొనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ!

## 'చేనేతలకు ఆపన్నహస్తం.. నేతన్న నేస్తం'



**రాజధాని వార్తలు, అనంతపురం :** కష్టాల్లో ఉన్న చేనేతలకు ఆపన్నహస్తం.. నేతన్న నేస్తం అని ఎంపీ తలారి రంగయ్య అన్నారు. శనివారం ఆయన అనంతపురంలోని ఉరవకొండలో నిర్వహించిన 'చేనేతల ఆత్మీయసభ'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లానే ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. రాబోయే ఐదేళ్లలో చేనేతరంగం దశ దిశలను సీఎం జగన్ మారుస్తారని తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా చేనేతలకు ఏడాదికి రూ. 24 వేలు ప్రభుత్వం ఇస్తుందని రంగయ్య తెలిపారు.

అదేవిధంగా నేతన్నల నిజమైన నేస్తం జగనన్న అని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. చంద్రబాబు చేనేతలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశారని మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా అందరికి నేతన్న నేస్తం వర్తిస్తుందన్నారు. కార్మికుల ఉత్పత్తుల అమ్మకానికి ఈ-కామర్స్ దిగ్గజాలు.. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని విశ్వేశ్వరరెడ్డి తెలిపారు.

రాజధాని వార్తలు దినపత్రికకు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మండల రిపోర్టల్లు కావలేను, సంప్రదించండి
ఫోన్ : 9440662699, 7680994755

### సున్నీ వక్ఫ్‌బోర్డు న్యాయవాది అసంతృప్తి

సుప్రీం తీర్పుపై సున్నీవక్ఫ్‌బోర్డు న్యాయవాది జఫర్యాబ్ జిలానీ అసంతృప్తి వ్యక్తంచేశారు. తీర్పు ప్రతి పూర్తిగా చదివాక భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని వెల్లడించారు.

### సర్వోన్నతమే కానీ నిర్దుష్టం కాదు: అసదుద్దీన్ ఒవైసీ



తాజా తీర్పుపై ఏఐఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ప్రత్యక్షంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ, తన ట్విటర్ ఖాతాలో మాత్రం "సుప్రీం బట్ నాట్ ఇన్‌ఫాలిబుల్" అనే పుస్తకం ముఖచిత్రాన్ని పోస్ట్ చేశారు.సర్వోన్నత న్యాయస్థానమే అయినా తప్పు చేయనిదేమీ కాదన్న అర్థంలో ఆయన ట్వీట్ చేశారు.

### ఇలాంటి తీర్పు వస్తుందనుకోలేదు

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ "మా అంచనాలకు విరుద్ధంగా తీర్పు వచ్చింది. మా వాదనలకు ఆధారంగా బలమైన సాక్ష్యాలు సమర్పించాం. మా న్యాయ కమిటీ ఈ తీర్పును సమీక్షిస్తుంది. కూల్చివేతకు గురైన బాబ్రీ మసీదు పునర్నిర్మాణం కోసం మా బాధ్యతను నిబద్ధతతో పూర్తిచేశాం" అంటూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ట్వీట్ చేసింది.

### అన్నీ మర్చిపోయి కలిసుందాం

**ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్**

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ తీర్పును స్వాగతిస్తూ అందరూ సంయమనం పాటించాలని కోరారు. గొడవలు-వివాదాలకు ముగింపు పలకాలని సూచించారు. గెలుపోటములుగా చూడరాదన్నారు. "మనం ఇందులో భాగస్వామ్యం అందించిన సహచరులు, బలిదానాలను గుర్తుచేసుకుందాం. సోదరభావాన్ని కాపాడేలా ప్రభుత్వ, సామాజిక స్థాయిలో జరుగుతున్న పూర్తి ప్రయత్నాలను మేం స్వాగతిస్తున్నాం, వారిని అభినందిస్తున్నాం. సంయమనంతో న్యాయం కోసం వేచిచూసిన భారత ప్రజలు అభినందనకు అర్హులు. దీనిని గెలుపు-ఓటమిగా చూడకూడదు. సంయమనంతో మీ ఆనందాన్ని వ్యక్తం చేయండి. గతంలో జరిగిన అన్ని విషయాలూ మర్చిపోయి, మనందరం శ్రీరామ జన్మభూమిలో గొప్ప ఆలయం నిర్మాణం కోసం మన కర్తవ్యం నిర్వహిద్దాం" అన్నారు.

# బోటు ప్రమాదాల నివారణకు కంట్రోల్ రూమ్‌లు

- విచారణ కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్
- అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశం
- ఈ నెల 21న ఎనిమిది కంట్రోల్ రూమ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన
- 90 రోజుల్లోగా అందుబాటులోకి..
- బోట్లన్నీ మరోసారి పూర్తిగా తనిఖీలు చేశాకే అనుమతులు
- కచ్చులూరు మందం ప్రమాదంపై ప్రభుత్వానికి విచారణ కమిటీ నివేదిక



**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలో అంతర్గత జలరవాణా వ్యవస్థను నియంత్రించడం ద్వారా బోటు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. బోటు ప్రమాదాల నివారణ, ప్రయాణికుల భద్రత కోసం 8 చోట్ల కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జలవనరులు, పోలీసు, పర్యాటక, రెవెన్యూ తదితర శాఖల సిబ్బందిని ఈ కంట్రోల్ రూమ్‌ల్లో నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి కంట్రోల్ రూమ్‌లో 13 మందిని నియమించాలని, అందులో ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ నెల 21వ తేదీన ఎనిమిది ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని నిర్ణయానికొచ్చారు. ఈ కంట్రోల్ రూమ్‌లను 90 రోజుల్లోగా అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం మండలం కచ్చులూరు మందం సమీపంలో సెప్టెంబరు 15న గోదావరిలో జరిగిన బోటు ప్రమాదంపై విచారణకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ తన నివేదికను బుధవారం సీఎం వైఎస్ జగన్‌కు అందజేసింది. ఈ నివేదికపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతర్గత జల మార్గాలు.. బోట్ల కదలికలు, వరద ప్రవాహాలు, వాతావరణ సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకునేలా కంట్రోల్ రూమ్‌లను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. తద్వారా బోట్ల నిర్వహణను సులభంగా పర్యవేక్షించవచ్చని చెప్పారు.

**బోట్లలో జీపీఎస్ తప్పనిసరి**

కంట్రోల్ రూమ్‌కు ఎమ్మార్వో ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. బోట్లలో ప్రయాణించే వారికి టిక్కెట్లు ఇచ్చే అధికారం కంట్రోల్ రూమ్‌లకే కట్టబెట్టాలన్నారు. బోట్లలో జీపీఎస్‌ను తప్పనిసరిగా అమర్చాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బోట్లలో మద్యం వినియోగించే అవకాశం ఇవ్వకూడదని స్పష్టంచేశారు. బోటు బయలుదేరడానికి ముందే సిబ్బందికి బ్రీత్ అనలైజర్ పరీక్షలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చూడగలిగితే.. ఆ మేరకు గ్రేడింగ్ ఇచ్చి, కంట్రోల్ రూమ్‌ల సిబ్బందికి రెండు నెలల జీతం ఇన్సెంటివ్‌గా ఇవ్వాలని సూచించారు.

**మరోసారి తనిఖీ చేశాకే అనుమతి**

రాష్ట్రంలో బోట్లన్నింటినీ మరోసారి తనిఖీ చేసి.. వాటి ఫిట్‌నెస్‌ను ధ్రువీకరించాకే అనుమతి ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తేల్చిచెప్పారు. సారంగి, బోటు సిబ్బందికి శిక్షణ, అనుభవం ఉంటేనే లైసెన్సు ఇవ్వాలన్నారు. ఆపరేటింగ్ స్టాండర్డ్ ప్రొసీజర్(ఎస్‌ఓపీ) రూపొందించాలన్నారు. కంట్రోల్ రూమ్‌లలో సిబ్బందిని తక్షణమే నియమించాలని ఆదేశించారు. బోట్లను క్రమం తప్పకుండా తనిఖీలు చేసి.. నిబంధనల మేరకు లేని బోటు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# రాజ్యాంగ ధర్మాసనంలోని న్యాయమూర్తులు

(మొదటిపేజీ తరువాయి)

సి.పంత్‌లతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది.జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ(జేఎన్‌యూ) విద్యార్థి నేత కన్హయ్య కుమార్‌ను ఒక దేశద్రోహం కేసులో 2016 ఫిబ్రవరి 15, 17 తేదీల్లో పటియాలా హౌస్ కోర్టుకు తీసుకొస్తున్నప్పుడు అతడిపై దాడి జరిగింది. దానిపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించాలని కోరుతూ సీనియర్ లాయర్ కామినీ జైశ్వాల్ వేసిన పిటిషన్‌ను 2018లో సీనియర్ జడ్జిగా ఉన్న గొగోయ్ తోసిపుచ్చారు.పనికిరాని పిల్స్, పిటిషన్లను ప్రోత్సహించని ప్రధాన న్యాయమూర్తిగా గొగోయ్‌కు చాలా పేరుంది. అలాంటి వ్యాజ్యాలతో కోర్టు సమయం వ ృథా చేసినందుకు ఆయన కొన్నిసార్లు పిటిషనర్లకు భారీ జరిమానాలు కూడా విధించారు.కానీ ప్రధాన న్యాయమూర్తి పదవిలో ఉన్నప్పుడు ఒక మహిళ తనపై ఆరోపణలు చేయడంతో ఆయన వివాదాల్లో చిక్కుకున్నారు. తర్వాత సుప్రీంకోర్టు ఆ ఆరోపణల్లో నిజం లేదంటూ కొట్టిపారేసింది.

**జస్టిస్ శరద్ అరవింద్ బాబ్డే**

రంజన్ గొగోయ్ తరువాత భారత ప్రధాన న్యాయమూర్తి కాబోతున్న జస్టిస్ శరద్ అరవింద్ బాబ్డే కూడా ముఖ్యమైన తీర్పులు ఇచ్చారు. వీటిలో ఢిల్లీ కాలుష్యం కూడా ఉంది. ఆయన 2013 ఏప్రిల్లో మధ్యప్రదేశ్ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు వచ్చారు. బాబ్డే భారత ప్రధాన న్యాయమూర్తిగా 2021 ఏప్రిల్ వరకూ కొనసాగుతారు. ఈయన మహారాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ అరవింద్ బాబ్డే తనయుడు. బాంబే హైకోర్టు నుంచి కెరీర్ ప్రారంభించారు. గగోయ్ పదవీ విరమణ తర్వాత ఆ పదవిలోకి రాబోతున్న బాబ్డే 47వ భారత ప్రధాన న్యాయమూర్తి అవుతారు.

ఆయన తీర్పుల్లో జోగేంద్ర సింగ్ వర్సెస్ మధ్యప్రదేశ్ కేసులో నిందితుడి మరణశిక్షను జీవిత ఖైదుగా మార్చడం లాంటివి ముఖ్యమైనవి. గోప్యతా హక్కు ఒక ప్రాథమిక హక్కుగా భిన్నాభిప్రాయం వ్యక్తం చేసినపుడు జస్టిస్ బాబ్డే తనకంటూ ఒక ప్రత్యేకత తెచ్చుకున్నారు. ప్రత్యేక గుర్తింపునిచ్చే ఆధార్ వ్యక్తి గోప్యతను పరిమితం చేస్తున్నట్లు ఆయన భావించారు. ఆధార్ లేనంత మాత్రాన ఏ పౌరుడూ ప్రభుత్వ రాయితీలు కోల్పోకూడదని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.ఓట్ల కోసం మతపరమైన మనోభావాలను ప్రేరేపించడం అభ్యర్థులు, ఓటర్ల వరకూ వ్యాపించిందని అభిప్రాయపడిన జస్టిస్ బాబ్డే ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో ఒకరుగా ఇచ్చిన తీర్పు కూడా చాలా కీలకమైనది.

**జస్టిస్ డీవై చంద్రచూడ్**

1985లో తన తండ్రి ఇచ్చిన తీర్పును తోసిపుచ్చడంసహా ఎన్నో కీలక తీర్పులు ఇచ్చిన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రముఖులు. ఆయన భారత ప్రధాన న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం పనిచేసిన జస్టిస్ వైవీ చంద్రచూడ్ తనయుడు.తండ్రి వైవీ చంద్రచూడ్ వ్యభిచార చట్టం రాజ్యాంగబద్ధంగా చెల్లుతుందని తీర్పు ఇచ్చారు. కానీ కొన్నేళ్ల తర్వాత ఆయన కొడుకు డీవై చంద్రచూడ్ చట్టంలోని 497 సెక్షన్ నిజానికి మహిళ మర్యాద, ఆత్మగౌరవాలను నాశనం చేస్తోందని తీర్పు ఇచ్చారు. మహిళ తమ భర్తలకు చరాస్తిగా మిగిలిపోకూడదని, ఆమె లైంగిక స్వేచ్ఛను కించపరిచేలా ఆ చట్టం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.జస్టిస్ ధనంజయ యశ్వంత్ చంద్రచూడ్ దిల్లీ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ, లా మాస్టర్ డిగ్రీ చేశారు. 2016లో ఆయన సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. ఆయన 2024 వరకూ ఈ పదవిలో ఉంటారు.

**జస్టిస్ అశోక్ భూషణ్**

ఉత్తరప్రదేశ్ జాన్‌పూర్‌కు చెందిన జస్టిస్ భూషణ్ 2016లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఆయన 2021 వరకూ ఈ పదవిలో ఉంటారు. 2001లో ఆయనను అలహాబాద్ హైకోర్టుకు శాశ్వత జడ్జిగా నియమించారు. తర్వాత 2015లో భూషణ్ కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు.పాన్ కార్డుకు ఆధార్ లింకును తప్పనిసరి చేయడంపై పాక్షిక స్టే ఇచ్చిన ధర్మాసనంలో జస్టిస్ అర్జన్ సిక్రీతోపాటూ భూషణ్ కూడా ఉన్నారు.ఆర్టీఐ చట్టం కింద ఎఫ్ఐఆర్ మినహాయింపు ఉందని సంబంధిత అధికారులు నిర్ణయించితే తప్ప, ఏ ఆర్టీఐ అయినా పోలీసులు ప్రాథమిక సమాచారి నివేదిక (ఎఫ్ఐఆర్) అందించాలని కేరళ హైకోర్టులో ఉన్నప్పుడు ఆయన బెంచ్ అభిప్రాయపడింది.


**జస్టిస్ అబ్దుల్ నజీర్**

జస్టిస్ నజీర్ కర్ణాటక హైకోర్టు నుంచి 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఆయన 2023 జనవరి వరకూ ఈ పదవిలో ఉంటారు. సుప్రీంకోర్టుకు వచ్చే ముందు ఆయన దేశంలోని ఏ హైకోర్టులోనూ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయలేదు.మంగళూరుకు చెందిన ఆయన కర్ణాటక హైకోర్టులో దాదాపు 20 ఏళ్లుగా పనిచేశారు.


అయోధ్య భూవివాదం కేసును విచారిస్తున్న ముగ్గురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనంలో ఆయన కూడా ఒకరు. ఈ అంశాన్ని కచ్చితంగా ఒక పెద్ద రాజ్యాంగ ధర్మాసనం ద్వారా విచారించాలని ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి నజీరే.ట్రిపుల్ తలాక్‌కు రాజ్యాంగ ప్రామాణికతను నిర్ణయించే ధర్మాసనంలో ఈయన కూడా ఒకరు. ట్రిపుల్ తలాక్‌ను కొట్టివేసే అధికారం ఉన్నది పార్లమెంటుకు, సుప్రీంకోర్టుకు కాదని, దానిపై ఒక చట్టాన్ని రూపొందించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్ ప్రభుత్వాన్ని ఆదేశించినపుడు, జస్టిస్ నజీర్ ఆయనతోపాటూ ఉన్నారు.

# చారిత్రక సంపద

(మొదటిపేజీ తరువాయి)



నిర్మాణాన్ని నిర్మించాడని పర్షియా భాషలో రెండు శాసనాలు ఈ పలకలపై ఉన్నాయి. బాబ్రీ మసీదు గోడలు తెల్లటి ఇసుక చట్టు ఫలకలతో దీర్ఘచతురస్రాకారంలో రూపొందించగా, గోపురాలు మాత్రం మందపాటి చిన్నవైన కాల్చిన ఇటుకలతో కట్టారు. వాస్తుశిల్పి గ్రాహం పిక్‌ఫోర్డు చెప్పిన ప్రకారం "బాబ్రీ మసీదు మిహ్రాబ్ నుంచి గుసగుస ధ్వని కూడా 200 అడుగుల దూరం స్పష్టంగా వినబడుతుందని వెల్లడించారు.



బాబ్రీ మసీదు నిర్మాణంలో వాడిన ఇసుక రాయి కూడా ధ్వనిని స్పష్టంగా ప్రసరింపచేయగల గుణాలు కలిగి ఉండగా, గుమ్మటాలు ప్రశాంత పర్యావరణాన్ని నింపుతుందన్నారు. ఇంతటి మహత్తర కట్టడానికి చరిత్రలో కూడా చోటు ఉండదేమోనని చరిత్రకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బావి కథ**

కేంద్రీయ ఆవరణ ముంగిట గల లోతైన బావికి ఉన్నట్లుగా చెప్పబడిన ఔషధ లక్షణాల గురించి బీబీసీ1989 డిసెంబరు నివేదికలోనూ, అనేక వార్తా పత్రికల వార్తా నివేదికలలో విశేషంగా చెప్పబడింది. బాబ్రీ బావి నీటి గురించిన తొలి ప్రస్తావన ఫరీదాబాద్ జిల్లా 1918 గెజిట్‌లో రెండు వరుసలలోని మసీదు గురించి రెండు పంక్తుల ప్రస్తావనలో పొందుపర్చబడింది,

**సీతారాముల విగ్రహ ప్రతిష్ట**

1949 డిసెంబరు 22 అర్ధరాత్రి, పోలీసులు నిద్రిస్తున్నప్పుడు 60 మంది వ్యక్తులు సీతారాముల విగ్రహాలను నిశ్శబ్దంగా మసీదులోకి పెట్టారని మరుసటి రోజు ఉదయం అయోధ్య పోలీసు ఠాణాలో కానిస్టేబుల్ మత ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదును సబ్ ఇన్‌స్పెక్టర్ రామ్ దూబే నమోదు చేశారు. తర్వాతి ఉదయం, ఒక భారీ హిందూ సమూహం దేవతా విగ్రహాలకు అర్చనలు చేసేందుకు మసీదులోకి వెళ్ళడానికి ప్రయత్నించిందని అప్పటి జిల్లా మేజిస్ట్రేట్ కె.కె.నాయర్ తెలుపుతూ 'ఆ సమూహం చాలా పట్టుదలతో తాళం పగులగొట్టి బలవంతంగా ప్రవేశించడంతో అత్యంత కష్టపరిస్థితుల్లో వారిని నియంత్రించవలసి వచ్చిందని' వెల్లడించారు. ఈ వార్త వినగానే ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ దేవతా విగ్రహాలు తొలగింపబడేలా చూడాలని ఆదేశించాడు. పంత్ ఆజ్ఞానుసారం, ప్రధాన కార్యదర్శి భగవాన్ సహాయ్, పోలీసు ఇన్స్పెక్టర్-జనరల్ వీఎస్ లహిరి ఫైజాబాద్‌కు దేవతా విగ్రహాలను తొలగించాల్సిందిగా తక్షణ ఉత్తర్వులు పంపారు. అయితే అప్పటి ఐసీఎస్ అధికారి కె.కె.నాయర్ హిందువులు ప్రతిఘటిస్తారని భయపడి ఆదేశాలను పాటించలేనని అభ్యర్థించాడు.

## విజయవాడ, గుంటూరులకు కొత్త రూపు


- సుస్థిరాభివృద్ధి నగరాల్లో ఏకీక ృత విధానం పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక
- దేశంలో ఐదు నగరాలు ఎంపికవగా రెండు మనవే



**రాజధాని వార్తలు, అమరావతి :** యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యూఎన్ఐడీవో) అమలు చేస్తున్న సుస్థిరాభివృద్ధి నగరాల్లో ఏకీకృత విధానం పైలట్ ప్రాజెక్టుకు విజయవాడ, గుంటూరు ఎంపికయ్యాయి. వీటితోపాటు రాజస్థాన్‌లోని జైపూర్, మధ్యప్రదేశ్‌లోని భోపాల్, కర్ణాటకలోని మైసూరులను కూడా పైలట్ ప్రాజెక్టుకి ఎంపిక చేశారు. కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, యూఎన్ హ్యాబిటాట్, జీఈఎఫ్ (గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ) సంస్థల భాగస్వామ్యంతో యూఎన్ఐడీవో ఈ పైలట్ ప్రాజెక్టును అమలు చేయనుంది. ఈ ఐదు నగరాల సుస్థిరాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం, అవసరమైన పెట్టుబడులు, సామర్థ్యం పెంపు, నాలెడ్జ్ బదిలీ అంశాల్లో యూఎన్ఐడీవో ఈ కార్పొరేషన్లకు చేయూతనివ్వనుంది. మొదటి దశలో విజయవాడ, గుంటూరుల్లో సుస్థిరాభివృద్ధి స్థితి ఎలా ఉందో అధ్యయనం చేస్తుంది. దీన్నిబట్టి విజన్‌ను రూపొందించుకుని ప్రాధామ్యాలు నిర్దేశించుకుంటుంది. అనంతరం వాటిని అభివృద్ధి చేయడానికి ఉన్న వనరులు, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ప్రాజెక్టును అమలు చేస్తుంది. భాగస్వామ్య సంస్థలతో కలిపి పెట్టుబడులు పెట్టాలనుకున్న అంశాలకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలపై సవివర నివేదికలు రూపొందిస్తుంది.

విజయవాడ, గుంటూరు కార్పొరేషన్‌లలో ప్రధానంగా మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, రవాణా నెట్‌వర్క్ అభివృద్ధి, కాలుష్యాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ఆర్థిక సహకారం అందించే అవకాశాలున్నాయి. యూఎన్ఐడీవో ప్రతినిధి బృందం తన అధ్యయనంలో భాగంగా రెండు రోజులుగా విజయవాడ, గుంటూరుల్లో పర్యటిస్తోంది. కార్పొరేషన్ల అధికారులు, సీఆర్‌డీఏ కమిషనర్‌తో సమావేశమై ఇక్కడి పరిస్థితులు, అవసరాలకు సంబంధించిన వివరాలు సేకరించింది.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి



**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** కేంద్ర పెట్రోలియం, సహజవాయువు, ఉక్కు, గనుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఒడిశా మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఒఎండిసి) నుంచి ఐరన్ ఓర్ సరఫరా అవుతుందని.. తక్కువ రేటుకు వచ్చేలా చర్చలు జరుపుతామని వెల్లడించారు. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు విషయంలో క ృషి చేస్తామని చెప్పారు. స్టీల్ ప్లాంట్ అభివ ృద్ధి చెందాలంటే జాయింట్ వెంచర్ అవసరముందని అభిప్రాయ పడ్డారు.

దేశంలో ఆంధ్రా, ఒడిశా, చత్తీస్‌గడ్ రాష్ట్రాలలో వున్న ఉక్కు పరిశ్రమలు కలిపి 85 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తుందన్నారు. 2030 నాటికి 2 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం పెరిగేలా కృషి చేస్తామన్నారు. స్టీల్ ప్లాంట్ ఉత్పత్తిలో కార్మికుల కృషి ప్రధానమన్నారు. కార్యక్రమంలో ఎంపీలు సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , ఎమ్మెల్సీ మాధవ్, హరిబాబు, సిఎండి పికే రథ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కోసం అత్యాధునిక లగ్జరీ ఎయిర్ క్రాఫ్ట్



**రాజధాని వార్తలు, గాంధీనగర్ :** గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపాని కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం 191 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక ఎయిర్ క్రాఫ్ట్ ను కొనుగోలు చేసింది. గవర్నర్, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల పర్యటనల కోసం ఈ ప్రత్యేక తేలికపాటి విమానాన్నే వినియోగించాల్సి ఉంటుంది. బొంబార్డియర్ ఛాలెంజర్-650 రకానికి చెందిన ఈ విమానానికి రెండు ఇంజిన్లు ఉంటాయి. ఒకేసారి 14 మంది ఇందులో ప్రయాణించవచ్చు. గంటకు 950 కిలోమీటర్ల వేగంతో ఏకధాటిగా 7000 కిలోమీటర్ల దూరం ప్రయాణించే సామర్థ్యం ఉన్న విమానం ఇది. మరో రెండు నెలల్లో ఇది గుజరాత్ ప్రభుత్వానికి అందనుంది.

ప్రస్తుతం గుజరాత్ ప్రభుత్వం వినియోగిస్తోన్న విమానం బీచ్ క్రాఫ్ట్ సూపర్ కింగ్ రకానికి చెందినది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో దాన్ని కొనుగోలు చేశారు. సుమారు 20 ఏళ్లుగా గుజరాత్ ముఖ్యమంత్రి ఆ విమానంలోనే అధికారిక పర్యటలను కొనసాగిస్తున్నారు. గంటకు 870 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్న బీచ్ క్రాఫ్ట్ విమానం తరచూ సాంకేతిక మరమ్మతులకు గురవుతుండటం వల్ల కొత్త విమానాన్ని కొనుగోలు చేసింది గుజరాత్ ప్రభుత్వం. బొంబార్డియర్ సంస్థ దీన్ని తయారు చేసింది. కొత్త విమానాన్ని కొనుగోలు చేయడానికి అయిదేళ్లుగా ప్రయత్నిస్తున్నామని, అది ఇప్పటికి కార్యరూపం దాల్చిందని గుజరాత్ పౌర విమానయాన డైరెక్టర్ కేప్టెన్ చౌహాన్ తెలిపారు. మరో రెండు నెలల్లోగా బొంబార్డియర్ ఛాలెంజర్ తమ చేతికి అందుతుందని అన్నారు. కస్టమ్స్ పౌర విమానాయాన మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ కార్యాలయం నుంచి అనుమతులను తీసుకోవాల్సి ఉందని, ఆ తరువాతే విమానాన్ని తమకు అందిస్తారని అన్నారు. బీచ్ క్రాఫ్ట్ సూపర్ కింగ్ ఎయిర్ క్రాఫ్ట్ తో చాలాదూరం ప్రయాణించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, కొన్నిసార్లు అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయన్నారు.

# ఫ్యాషన్ రంగంలో సినీడ్ బుర్కీ

**ఫ్యాషన్ ప్రపంచంలో అడుగుపెట్టాలంటే పొడుగ్గా, అందంగా ఉండాలి. ఫ్యాషన్ వస్త్రాలు ధరిస్తే ప్రేక్షకులు కేరింతలు కొట్టాలి అని అనుకుంటాం. అయితే మరుగుజ్జు మహిళకూడా అందులో పాల్గొని తన ఆత్మస్థయిర్యాన్ని ఇనుమడించగలిగింది అమె మరెవరో కాదు సినీడ్ బుర్కీ.**

బ్రిటిష్ వోగ్ మ్యాగజీన్ సెప్టెంబర్ ఎడిషన్ ముఖచిత్రంగా ఆమె ఫొటో ప్రచురితమైంది. ఆమె ఒక రచయిత్రి, విద్యావేత్త, న్యాయవాది. ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ భవనాలు, దుస్తులు, జీవితం అన్నిటిపై సమాన హక్కులు ఉండాలని, ఆ మేరకు ఈ ప్రపంచాన్ని మార్చాలనుకుంటున్నారామె. సినీడ్ ఒక మరుగుజ్జు. కానీ, అలా తనని పిలవడం ఆమెకు నచ్చదు. ఆమె గురించి ఎవరైనా చెప్పేటప్పుడు లిటిల్ పర్సన్ అంటే బాగుంటుందంటారామె. ఆమె ఊహిస్తున్న భవిష్యత్తులో ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుంది. గతకాలపు అణచివేతలు, అభివృద్ధికి దూరం చేయడాలు లేని సమాజాన్ని ఆమె కోరుకుంటున్నారు.

చిన్నతనంలో తనను తల్లిదండ్రులు ఎంతగానో ప్రేమించేవారని ఆమె చెప్పారు. తన విజయం వెనుక తల్లిదండ్రుల మద్దతు, ప్రేమ ఉన్నాయంటారామె. మా నాన్న కూడా మరుగుజ్జే. ఒక మరుగుజ్జుగా ఆయన ఈ ప్రపంచంలో మనుగడ సాధించి, అభివృద్ధిలోకి వచ్చారు కాబట్టి అంతా సరిగ్గా జరుగుతుందని అనుకున్నాను" అన్నారు సినీడ్. ఆ తరువాత ఆమెకు పెద్ద సవాల్ ఎదురైంది. ఇది తనలాంటి వారికోసం డిజైన్ చేసిన ప్రపంచం కాదని అర్థమైంది. కుర్చీలు, దుకాణాల్లోని కౌంటర్లు, లాకర్లు, వాష్ బేసిన్లు ఏవీ తనలాంటివారికి అనుకూలంగా డిజైన్ చేసినవి కావని తెలుసుకుంది. నా పరిమాణం ఆధారంగా ఇతరులు నా గురించి ఏమనుకుంటున్నారన్నదీ ఆమెకు సవాల్‌గా కనిపించింది. కానీ, జనం దృష్టిలో ఏర్పడిపోయిన ఆ భావనను తొలగించడాన్ని బాధ్యతగా తీసుకున్నారామె.

ఫ్యాషన్‌పై సినీడ్‌కు చిన్ననాటి నుంచే ఆసక్తి మొదలైంది. ప్రపంచంలోని డిజైన్లు తన కోసం కాదని అర్థమైంది అంటారామె.

సినీడ్ తల్లి, అక్కచెల్లెళ్లు, సోదరుడు మరుగుజ్జులు కారు. తోబుట్టువులందరిలోనూ తనే పెద్దదైనప్పటికీ వారిలా తనకు కావాల్సిన దుస్తులు దొరకలేదని ఆమె గుర్తించారు. వారికి రకరకాల డిజైన్లు, రంగుల్లో దుస్తులు దొరుకుతుంటే తనకు మాత్రం అలాంటి అవకాశం లేకుండాపోయింది.'అప్పుడు ఇంటర్నెట్ ప్రపంచంలోకి అడుగు పెట్టింది. నేనెంత ఎత్తున్నాన్న అంశంతో సంబంధం లేకుండా బతకగలిగే ప్రపంచం అది. అక్కడ నేనెవరన్నది నా వాదనా పటిమే చాటుతుంది'ఆన్‌లైన్లో ఆమె చాలా ధైర్యంగా ఉండేవారు.. తాను మెచ్చిన వ్యక్తులతో మాట్లాడేవారు.

'చిన్నప్పుడు ఫ్యాషన్ రంగానికి తనలాంటివారు మినహాయింపని భావించాను, కానీ, అదే తన కెరీర్ ఎందుకు కాకూడదని 29 ఏళ్ల వయసులో అనిపించింది" అని చెప్పారామె. సెప్టెంబరులో వోగ్ మ్యాగజీన్ ముఖచిత్రంపై సినీడ్ ఫొటో వచ్చింది. ఒక మరుగుజ్జుకు ఆ గుర్తింపు రావడం అదే తొలిసారి. సినీడ్ పెద్దవుతున్నకొద్దీ తనలాంటి వారు ప్రపంచంలో ఇంకెవరెవరున్నారో తెలుసుకోవాలనే తాపత్రయంతో పుస్తకాలు, పత్రికలు, ప్రకటనల్లో వెతుకుతూ ఉండేవారు. స్కూళ్లో సిబ్బంది గదుల్లోనూ చూసేవారు. రాజకీయాల్లో ఎవరైనా ఉన్నారా అని పరిశీలించేవారు. వోగ్ మ్యాగజీన్ ముఖచిత్రంగా వచ్చిన తరువాత ఆమెలాంటి ఎందరో మరుగుజ్జులు తాము సినీడ్ చిత్రమున్న మ్యాగజీన్ పట్టుకుని దిగిన ఫొటోలను ఆమెకు పంపించారు.

తన అడుగుజాడల్లో నడిచే మరో మరుగుజ్జు రావడానికేమీ శతాబ్దాలు పట్టదనిపిస్తోందని ఆమె అన్నారు. అంతేకాదు... ఫ్యాషన్ రంగం దృష్టి మారుతోంది. తమలాంటివారికీ ఫ్యాషన్ ఇప్పుడు అందుబాటులోకి వస్తోందని ఆమె అర్థం చేసుకున్నారు.

ఆమె వార్డ్‌రోబ్‌లో ఇప్పుడు క్రిస్టొఫర్ కేన్, గుచీ, గివెన్చీ, స్టెల్లా మెక్‌కార్ట్నీ, బుర్‌బెర్రీ బ్రాండ్ వస్త్రాలున్నాయి. గొప్ప దుస్తులు వేసుకోవడం తన లక్ష్యమేమీ కాదని, కానీ అవేమీ తమకు అందుబాటులో లేనివి కావని నిరూపించడమే తన లక్ష్యమని అంటారామె. ఎవరైనా నిజంగా సమాజాన్ని మార్చాలనుకుంటే, మొదట ఆలోచనలు మార్చుకోవాలని సినీడ్ అంటారు.

ఇటీవలి కాలంలో సినీడ్ ప్రపంచవ్యాప్తంగా పాఠశాలలు, చర్చిలు సందర్శిస్తూ సమ్మిళిత ప్రాతినిధ్యంపై మాట్లాడుతున్నారు.

ఒకప్పటి కంటే ప్రస్తుత ప్రయాణం సులభమైంది కానీ, విమానాలు, విమానాశ్రయాల్లో తనలాంటి వారికి కావాల్సిన సౌకర్యాలు లేవు" అంటారామె. విమానం సీట్లో తనకు తాను కూర్చోలేకపోవడం నుంచి,



టాయిలెట్ తలుపు మీద ఉన్న తాళాన్ని అందుకోలేకపోవడం, తన సామగ్రిని పైన పెట్టలేకపోవడం' వంటివన్నీ ఇబ్బందేనంటారామె. 'అనేక విమానాశ్రయాల్లో వైకల్యంతో ఉన్నవారికి సేవలందించడానికి వసతులు, సిబ్బంది ఉన్నారు. అదేసమయంలో డిజైన్ విషయంలో సాధారణ వ్యక్తులకు, మరుగుజ్జులకు మధ్య అంతరాన్ని తొలగించే ప్రయత్నమూ వేగవంతం చేయాలి" అని ఆమె కోరుతున్నారు.

## తుళ్ళూరు పాఠశాలకు ప్రతిభా అవార్డుల పంట



బిందు శిరీష సీహెచ్ కావ్య ఎం.కల్పన కే.లోకేష్ కుమార్‌సాయి దుర్గారావు షేక్ సొహైల్‌ఖాన్

**రాజధాని వార్తలు, తుళ్ళూరు :** తుళ్ళూరులోని కేవీఆర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు ప్రతిభా అవార్డులు వరించాయి. 2018-2019 విద్యాసంవత్సరానికి తుళ్ళూరు మండంలో పదో తరగతిలో ప్రతిభ దాటిన అరుగురు విద్యార్థులను రాష్ట్రప్రభుత్వం ఎంపిక చేసింది గతంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకూ పురస్కారాలు అందజేసేవారు తాజాగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను మాత్రమే ఎంపిక చేస్తున్నారు. ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందజేయనున్నారు. తుళ్ళూరులోని కేవీఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బిందుశిరీష, సీహెచ్ కావ్య, ఎం.కల్పన, కే.లోకేష్. కుమార్‌సాయి దుర్గారావులు ఎంపిక కాగా. రాయపూడిలోని శ్రీకృష్ణదేవరా యులు జడ్పీ ఉన్నరు పాఠశాలకు చెందిన షేక్. సొహైల్‌ఖాన్ ఎంపియయ్యారు. ఆయా పాఠశాల ప్రదానోపాద్యాయులు బీవీ కృష్ణారావు. జిరాంబాబు విద్యార్థులను అబినందించారు ఎంపికైన విద్యార్థులకు రూ.20వేల నగదు ప్రోత్సాహంతో పాటు ట్యాబ్ అందజేస్తారు.

## అక్రమాలకు పాల్పడితే సహించం: మంత్రి వనిత

**ఐసీడీఎస్ అధికారుల పనితీరుపై మంత్రి అసంతృప్తి**



**రాజధాని వార్తలు, అనంతపురం :** అవినీతి, అక్రమాలకు పాల్పడే అధికారులు, కాంట్రాక్టర్లపై కఠినచర్యలు తప్పవని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత హెచ్చరించారు. శనివారం అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారుల పనితీరుపై మంత్రి వనిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాల్లో అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేదిలేదన్నారు. అంగన్‌వాడీలకు చేరాల్సిన సరుకులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు భారీగా దోపిడీ చేశారని.. సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి వనిత స్పష్టం చేశారు.

**రాజధాని వార్తలు పత్రికను ఆన్‌లైన్‌లో...**
www.rajadhanivartalu.com twitter/rajadhani
youtube/rajadhanivartalu 9440662699

## శతాబ్దాల సమస్యకు పరిష్కారం లభించింది: కన్నా



సుదీర్ఘకాలంగా అనేక ప్రభుత్వాలను ఇబ్బందిపెట్టిన అయోధ్య భూవివాదంపై సుప్రీం కోర్టు తుది తీర్పు వెలువరించింది. అయోధ్యలోని వివాదాస్పద స్థలం హిందువులదేనని స్పష్టం చేసింది. దీనిపై ఏపీ బీజేపీ చీఫ్ కన్నా లక్ష్మీనారాయణ స్పందించారు. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేశారు. శతాబ్దాల సమస్యకు పరిష్కారం లభించిందని పేర్కొన్నారు.

దశాబ్దాల తరబడి సాగిన వాదోపవాదాలను విన్న తర్వాత, సాక్ష్యాల పరిశీలన అనంతరం, సత్యశోధన జరిపిన పిదప సుప్రీం కోర్టు ఆమోదయోగ్యమైన తీర్పు వెలువరించిందని వ్యాఖ్యానించారు. ఇది గెలుపోటముల విషయం కాదని, దేశ ప్రజలందరూ ఒక్కటేనంటూ భిన్నత్వంలో ఏకత్వం నిరూపించాల్సిన సమయం అని పిలుపునిచ్చారు.

## అయోధ్య తీర్పుపై ఏపీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా స్పందన



**రాజధాని వార్తలు కడప :** అయోధ్య కేసులో సుప్రీంకోర్టు నేడు చరిత్రాత్మక తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ముస్లింలకు ప్రత్యామ్నాయంగా మరో చోట స్థలాన్ని కేటాయించాలని.. వివాదాస్పద స్థలాన్ని రామ జన్మభూమి న్యాస్‌కు అప్పగిస్తున్నట్లు సుప్రీం కీలక తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా స్పందించారు. 'కోర్టు తీర్పును గౌరవిస్తామని ముస్లింలంతా ముందు నుంచే చెబుతున్నాం. అందరూ సంయమనం పాటించాలి,మనమంతా సోదరులం' అని అంజాద్ బాషా వ్యాఖ్యానించారు.

# పెట్టుబడులకు ఏపీ అనుకూలం

**విశాఖలో బిమ్స్‌టెక్ అంతర్జాతీయ సదస్సు ప్రారంభం**



**రాజధాని వార్తలు, విశాఖ :** విభజన చట్టంలోని హామీ మేరకు ఏపీలో దుగరాజపట్నం, రామయ్యపట్నంలలో పోర్టుల ఏర్పాటుపై ఏపీ ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి నివేదిక కోరామని..రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రెండింటిలో ఒక చోట జాతీయ పోర్టు నిర్మాణం చేపడతామని కేంద్ర నౌకాయాన శాఖా మంత్రి మన్సూక్ మాండవియా తెలిపారు. బంగాళాఖాతా నికి ఆనుకుని ఉన్న ఏడు దేశాలతో పోర్టుల అభివృద్ధిపై రెండు రోజుల బిమ్స్ టెక్ అంతర్జాతీయ సదస్సు విశాఖ లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి మన్సూక్ మాండవియా మాట్లాడుతూ.. బిమ్స్ టెక్ లో భారతదేశం పాత్ర అత్యంత కీలకమైందని...ఏడు దేశాల మధ్య పోర్టుల అభివృద్ధి, ఎగుమతులలో సహాయ సహకారాలపై చర్చించి పరస్పర అంగీకార నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బంగ్లాదేశ్-ఇండియా మధ్య పరస్పర ఒప్పందాల కారణంగా నేరుగా ఎగుమతులకి అవకాశం ఏర్పడిందని వివరించారు. క్రూయిజ్ టూరిజం అభివ ృద్ధికి ఫిబ్రవరిలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించబోతున్నామని చెప్పారు. ఐఐటి ఖరగ్పూర్ లో పోర్టుల అభివృద్ధి పై వెయ్యి కోట్లతో అత్యాధునిక పరీక్షల సాంకేతిక ల్యాబరేటరీ ఏర్పాటు చేశామన్నారు. సాగర్మాల యోజన లో రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 73 ప్రాజెక్ట్ ల అభివృద్ధి చేపడుతున్నామన్నారు.

**పెట్టుబడులకు ఏపీ అనువైన రాష్ట్రం..**

పెట్టుబడులకి ఆంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రమని...తమ ప్రభుత్వం పెట్టుబడుదారులకి సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేస్తామని ఏపీ మంత్రులు గౌతమ్ రెడ్డి, అవంతి శ్రీనివాస్ లు తెలిపారు. విశాఖ నగరం పర్యాటకంగా...ఆర్థికంగా పెట్టుబడులకి అవకాశమన్నారు. ఈ సదస్సులో భాగంగా పోర్టుల అభివృద్ధి, ఉత్పత్తి పెంపు, పెట్టుబడి అవకాశాలు, స్వేచ్ఛా వాణిజ్య అభివృద్ధి, టూరిజం అభివృద్ధి, సెక్యూరిటీ,సేఫ్టీ కి సంబంధించిన అంశాలపై ఏడు దేశాల ప్రతినిధులు చర్చించారు. బంగాళాఖాతం అనుకుని ఉన్న దేశాల మధ్య బహుళ రంగాలు, సాంకేతిక, ఆర్థిక రంగాల సమన్వయంపై ఈ సదస్సు చర్చకు వేదికగా మారింది. 1997 లో బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, శ్రీలంక, థాయిలాండ్, నేపాల్, భూటాన్ లు సభ్య దేశాలుగా బిమ్స్ టెక్ ప్రారంభమైంది. బిమ్స్ టెక్ ప్రారంభమైన 32 సంవత్సరాల తర్వాత తొలిసారి విశాఖ పోర్టు ఇందుకు ఆతిథ్య మిస్తోంది. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, విశాఖ పోర్టు ట్రస్ట్ చైర్మన్ రామ్మోహనరావు, ఏడు దేశాల ప్రతినిధులు, ప్రైవేట్ పోర్టుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'దేవాదాయ ఆస్తుల పరిరక్షణకు చర్యలు'



**రాజధాని వార్తలు, కాకినాడ :** దేవాదాయ,ధర్మాదాయ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 'దేవుని ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ భూములు,ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూస్తాం' అని కన్నబాబు తెలిపారు. కాకినాడ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో భూముల విలువ పెరగడంతో కొందరు దేవాదాయ భూములను అన్యాక్రాంతం చేశారని అన్నారు.

భావనారాయణ స్వామి ఆలయం, భగ్గవరపు సత్రం, అన్నదాన సమాజం, నుకాలమ్మ మాన్యంకు చెందిన కొన్ని భూములు అన్యాక్రాంతం అయినట్లు గుర్తించామని వెల్లడించారు. వాటిలో కొన్నింటిని వెనక్కి తీసుకుని ఆయా ఆలయాలకు అప్పగించామని చెప్పారు. ఇంకా ఆక్రమణల్లో ఉన్న భూములు, ఆస్తులను గుర్తించి వాటిపై అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామని మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు.

## అధ్యక్షుడు గా శ్రీనివాసరెడ్డి..



**రాజధాని వార్తలు, :** ఐ.జే.యు. అధ్యక్ష స్థానానికి దేవులపల్లి అమర్ చేసిన రాజీనామా ను జాతీయ కార్యవర్గ సమావేశం ఆమోదించింది. తాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మీడియా మరియు అంతర్రాష్ట్ర వ్యవహారాల సలహాదారు గా నియమితుడయ్యా ననీ, అందువల్ల ఐ.జే.యు. అధ్యక్ష స్థానానికి రాజీనామా చేస్తున్నట్లు అమర్ ఆగస్ట్ 29 వ తేదీన రాజీనామా చేశారు. ఈ రోజు ఐ.జే.యు. జాతీయ కార్యవర్గ అత్యవసర సమావేశం అమర్ రాజీనామాను ఆమోదించింది. ఆయన స్థానం లో యూనియన్ సీనియర్ నేత కే.శ్రీనివాస్ రెడ్డిని నూతన అధ్యక్షునిగా కార్యవర్గం ఎన్నుకున్నది.

## టీటీడీ చైర్మన్ పిఆర్వోగా కాశీ విశ్వనాథం



**రాజధాని వార్తలు, తిరుపతి :** సీనియర్ పాత్రికేయులు కాశీ విశ్వనాథం తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) చైర్మన్ ప్రజాసంబంధాల అధికారిగా బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు గురుకాంతాచారి శుభాకాంక్షలు తెలియజేశారు.



**ఈనెల 14న సీఎం నాడు-నేడు సభ కోసం ఒంగోలులోని పీవీఆర్ బాలుర హైస్కూల్ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, జిల్లా కలెక్టర్ పోల భాస్కర్, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తదితరులు**

'రాజధాని వార్తలు' పేపర్‌లో ప్రకటనల కొరకు
సంప్రదించండి
94406 62699
76809 94755
rajadhanivartalu1@gmail.com

## ఏపీ తీరంలో భారత్, అమెరికా సైనిక విన్యాసాలు

**రాజధాని వార్తలు, విశాఖపట్నం :** అమెరికా, భారత్ త్రివిధ దళాలు ప్రపంచంలోనే తొలిసారిగా ఏపీలోని సాగర జలాల్లో విన్యాసాలు నిర్వహించి తమ సైనిక పాటవాన్ని ప్రపంచ దేశాలకు చాటనున్నాయి. ఈ నెల 14 నుంచి 8 రోజుల పాటు విశాఖలోని తూర్పునౌకాదళ ప్రధాన కేంద్రం ఆధ్వర్యంలో విశాఖ, కాకినాడ తీరాలు దీనికి వేదిక కాబోతున్నాయి. ఇప్పటికే ఇరుదేశాల రక్షణ, విదేశాంగ మంత్రులు దీనిపై చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడటంతో పాటు భద్రత, పరస్పర సహకారం, విపత్తుల వేళ పరస్పర తోడ్పాటు వంటి అంశాలను బలోపేతం చేసుకోవడమే విన్యాసాల ప్రధాన లక్ష్యమని నౌకాదళాధికారులు చెబుతున్నారు.

**పులి విజయం పేరుతో..**

ఈ ప్రతిష్టాత్మక విన్యాసాలను 'టైగర్ ట్రయాంఫ్' (పులి విజయం) పేరుతో నిర్వహించనున్నారు. 500 మంది అమెరికన్ మెరైన్స్, సెయిలర్స్, ఎయిర్‌మెన్, భారత దేశపు త్రివిధ దళాలకు చెందిన 1,200 మంది దీనిలో పాల్గొనున్నారు.

**శాంతియుతంగా ఇండో పసిఫిక్ సాగర జలాలు**

ఇండో, పసిఫిక్ సాగర జలాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి సంయుక్త విన్యాసాలు ఉపయోగపడతా యని రక్షణ నిపుణులు భావిస్తున్నారు. టైగర్ ట్రయాంఫ్ విన్యాసాల కంటే ముందుగా.. భారత్, అమెరికా సంయుక్తంగా వివిధ దేశాలతో కలిసి యూఎస్-ఆసియా ఉమ్మడి సైనిక విన్యాసాలు, జపాన్, భారత్, ఫిలిప్పీన్స్‌తో సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహించాయి.

**తీవ్రవాద సంస్థలకు హెచ్చరికలు**

ప్రపంచ దేశాల్లో పేట్రేగుతున్న ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు, తీవ్రవాద సంస్థలకు భారత్, అమెరికా ఆయుధ సంపత్తి సత్తా చాటేందుకు టైగ ర్ ట్రయాంఫ్ విన్యాసాలు ప్రధాన వేది క కానున్నా యి. భారత్‌కు చెందిన ఐఎన్ఎస్ జలష్వా, ఐఎన్ఎస్ ఐరావత్‌తో పాటు అమెరికాకు చెందిన యూఎస్ఎస్ జర్మన్ టౌన్ యుద్ధ నౌకలు ఈ విన్యాసాల్లో ఆకర్షణగా నిలవనున్నాయి.

# వరద తగ్గింది.. 'ఇసుక' పెరిగింది

**ఐదు రోజుల్లో 4 లక్షల టన్నుల వెలికితీత**

**నీరు పూర్తిగా తగ్గితే కోరినంత సరఫరా చేసేందుకు ఏపీ ఎండీసీ సన్నద్ధం**



**రాజధాని వార్తలు, అమరావతి :** ఇసుక రీచ్‌ల వద్ద వరద నీరు తగ్గుముఖం పడుతుండటంతో ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీ ఎండీసీ) ఇసుక సరఫరాను క్రమేణా పెంచుతోంది. రీచ్‌లలో నీరు పూర్తిగా ఇంకిపోతే ప్రజలు కోరినంత ఇసుకను స్టాక్ యార్డుల ద్వారా అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈనెల 1వ తేదీన 31,576 మెట్రిక్ టన్నుల ఇసుక మాత్రమే రీచ్‌ల నుంచి స్టాక్ యార్డులకు చేరింది. శుక్రవారం ఇది 96,600 టన్నులకు పెరిగింది. గడచిన ఐదు రోజుల్లో మూడు రెట్లు అధికంగా ఇసుక లభించింది. ఈ నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ సుమారు 4 లక్షల టన్నుల ఇసుకను ఏపీ ఎండీసీ స్టాక్ యార్డులకు చేరవేసింది. తూర్పు గోదావరి జిల్లాల్లో తవ్విన ఇసుకను కలిపితే 4.30 లక్షల టన్నుల వరకూ ఉంటుందని అధికారులు తెలిపారు. మరో పది రోజుల్లో తవ్వకాలను రెట్టింపు చేయడం ద్వారా కోరినంత ఇసుకను ప్రజలకు అందించేందుకు సంసిద్ధంగా ఉన్నారు.

**రోజుకు 2 లక్షల టన్నుల సరఫరా**

ఇదే పరిస్థితి కొనసాగి మరిన్ని రీచ్‌లలో వరద నీరు ఇంకిపోతే రోజుకు రెండు లక్షల టన్నుల ఇసుకను స్టాక్ యార్డులకు చేరవేసి ప్రజలకు అందించేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నామని ఏపీ ఎండీసీ వైస్ చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూధన్‌రెడ్డి 'సాక్షి'కి తెలిపారు. వర్షాలు ఆగిపోతే వారం రోజుల్లోనే ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఒకవేళ ప్రతికూల పరిస్థితులు ఎదురైనా అధిగమించి ప్రజలకు కొరత లేకుండా చూడాలనే ఉద్దేశంతో ఇప్పటికే జిల్లాల్లోని వంకలు, వాగులు, ఏర్లలో ఇసుక తవ్వకాలకు అనువైన 300 ప్రాంతాలను గుర్తించామని తెలిపారు.




**ఆర్‌డిఓ ఖాజా వలీ గారిని మర్యాద పూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన అయూబ్ ఖాన్, మిత్రులు**

## ఇంటర్ విద్యార్థులకూ 'కలాం' విద్యా పురస్కారాలు

**రాజధాని వార్తలు, అమరావతి :** పదో తరగతిలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఏటా ఇచ్చే 'డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యా పురస్కార' అవార్డులను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులకూ విస్తరించారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఈ నెల 11న ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ ఉత్తర్వులు జారీచేశారు.

## పెట్టుబడులే లక్ష్యంగా ఎంపీ శ్రీధర్ అమెరికా టూర్!



**రాజధాని వార్తలు :** అమెరికాలోని పరిశ్రమలు, వ్యాపార వేత్తలతో ఏపీ ప్రభుత్వ సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా లోక్‌సభ ఎంపీ కోటగిరి శ్రీధర్, ఏపీ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి పండుగాయల రత్నాకర్‌లు ఏయూఎస్ఐబి (ది ఎలైన్స్ ఫర్ యూఎస్ ఇండియా బిజినెస్) ప్రతినిధి బృందాన్ని కలిశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాల్సిందిగా వారిని ఆహ్వానించారు.

రాజధాని వార్తలు దినపత్రికలో
పనిచేయుటకు నెట్ ఎడిటర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఎడ్వర్టైజ్‌మెంట్
ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్‌లు కావలెను
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన
జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

# త్వరలో మూడు చారిత్రాత్మక తీర్పులు

**రాజధాని వార్తలు, న్యూఢిల్లీ :** దేశంలో కీలక మార్పులకు నాంది పలికే మూడు తీర్పులను సుప్రీంకోర్టు వెలువరించనుంది. శబరిమలలో అన్ని వయస్సుల మహిళలకు ప్రవేశం, రాఫేల్ యుద్ధ విమానాలు, సీబీఐ అధికారుల మధ్య వివాదం కేసుల్లో తీర్పులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ వెలువరించనున్నారు.

శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ గతేడాది ఫిబ్రవరి 6న ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలైంది. దీనిపై కూడా విచారణ పూర్తిచేసిన త్రిసభ్య ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో తీర్పును వచ్చే వారం సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించనుంది.

రఫేల్ యుద్ధ విమానాల కొనుగోళ్లు, సీబీఐ డైరెక్టర్ల మధ్య వివాదంపై కూడా తీర్పు



వెల్లడికానుంది. అయ్యప్ప ఆలయంలోకి 10 నుంచి 45 ఏళ్ల లోపు మహిళలకు ప్రవేశం నిషేధం. దీనిపై మహిళ హక్కుల కార్యకర్తలు దాఖలుచేసిన పిటిషన్లను విచారించిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం 4-1తో వారికి అనుకూలంగా




తీర్పునిచ్చింది. అయితే, ధర్మాసనంలోని మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఇందు మల్హోత్రా మాత్రం మిగతా సభ్యుల తీర్పుతో ఏకీభవించలేదు. 10 నుంచి 45 ఏళ్లలోపు మహిళలను శబరిమలలోకి




అనుమతించడం అంటే మత సంప్రదాయాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకోవడమేనని ఆమె అభిప్రాయపడ్డారు. దీన్ని మహిళా వివక్షగా చూడరాదని అన్నారు.

**- ఖాన్**

# 'కనెక్ట్ టు ఆంధ్రా'



**సచివాలయంలో కనెక్ట్ టు ఆంధ్రా వెబ్ పోర్టల్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి**

**రాజధాని వార్తలు, అమరావతి :** 'కనెక్ట్ టు ఆంధ్రా' కింద రాష్ట్రంపై ఉన్న ప్రేమాభిమానాలు చాటాలని ప్రవాసాంధ్రులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సచివాలయం లోని తన కార్యాలయంలో కనెక్ట్ టు ఆంధ్రా వెబ్ పోర్టల్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ కింద నిధులు, అలాగే దాతలు, సంస్థలు, ప్రవాసాంధ్రుల నుంచి వచ్చే సాయం కోసం ప్రత్యేకించి ఈ వెబ్ పోర్టల్‌ను రూపొందించారు. కనెక్ట్ టు ఆంధ్రాకు ముఖ్యమంత్రి చైర్మన్‌గా, సీఎస్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ప్రవాసాంధ్రులకు పిలుపునిచ్చారు. సొంత గ్రామంలో అమలవుతున్న నవరత్నాలు, నాడు-నేడు సహా.. ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరైనా సాయం చేయొచ్చని.. రాష్ట్రంపై ఉన్న ప్రేమాభిమానాలు చాటేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. 'మీరు ఎంత సాయం చేస్తారన్నది ముఖ్యం కాదు.. మీ గ్రామంలో.. లేదా మీ నియోజకవర్గంలో.. లేదా మీ జిల్లాలో మీరు ఏ కార్యక్రమమైనా చేపట్టొచ్చు.. లేదా ఏ కార్యక్రమానికైనా ఎంత మొత్తమైనా సాయం చేయొచ్చు. మెరుగైన రాష్ట్రం కోసం ఎంతోకొంత మంచి చేయడానికి ఖండాంతరాల్లో ఉన్న వారంతా ముందుకు రావాలి' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిపాలన కమిషనర్ విజయ్‌కుమార్, ప్రణాళిక శాఖ డిప్యూటీ సెక్రటరీ కోటేశ్వరమ్మ, ఏపీఎన్ఆర్టీ చైర్మన్ మేడపాటి వెంకట్ పాల్గొన్నారు.

# 'మైనారిటీ సంక్షేమ దినోత్సవం



**రాజధాని వార్తలు, విజయవాడ:** జనాబ్‌అబుల్ కలాం ఆజాద్ 132వ జయంతి ఏర్పాట్లను శనివారం డిప్యూటీ సీఎం అంజాద్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనాబ్‌అబుల్ కలాం ఆజాద్ జయంతిరోజు విద్యాదినోత్సవాన్ని, మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్‌మెంట్ పురస్కారానికి జాబితా సిద్ధమైనట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై జేసీ మాధవీలతకు అంజాద్ బాషా పలు సూచనలు ఇచ్చారు.

# నాట్స్ క్రికెట్ టోర్నీకి అనూహ?్య స్పందన




**రాజధాని వార్తలు, సెయింట్ లూయిస్ :** అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) తాజాగా సెయింట్ లూయిస్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించింది .సెయింట్ లూయిస్ పరిసర ప్రాంతాల్లోని తెలుగు క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఈ టోర్నమెంట్‌లో పాల్గొని తమ సత్తా చాటేందుకు ప్రయత్నించారు. ఈ మెగా క్రికెట్ టోర్నీలో 15 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో వల్కన్స్ టీమ్, బ్లూ పాంతర్స్ టీమ్‌లు తలపడ్డాయి.

ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ టోర్నీలో వల్కన్స్ టీమ్ విజేతగా నిలవగా, బ్లూ పాంతర్స్ రన్నరప్‌గా నిలిచింది. వల్కన్స్ టీమ్‌కు చెందిన విశాల్‌కు మ్యాన్ ఆఫ? ది మ్యాచ్ అవార్డు దక్కింది. బ్లూ పాంతర్స్‌కు చెందిన వెంకటేష్ ఉత్తమ బ్యాట్‌మెన్‌గా, వల్కన్స్ టీమ్‌కు చెందిన మహేశ్ బెస్ట్ బౌలర్‌గా ఎంపికయ్యారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎపిఎస్‌డిసి)




**రాజధాని వార్తలు, అమరావతి :** గ్రామీణ ప్రాంతాల్లోని యుత, మహిళలకు డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా స్కిల్స్ ఆన్ వీల్స్ పేరుతో నైపుణ్య రథాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయం దగ్గర సంస్థ చైర్మన్ చల్లా మధుసూదన్ రెడ్డి, ఎండి, సీఈవో డాక్టర్ అర్జా శ్రీకాంత్, ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఈ.డి.ఐ.ఐ) సౌత్ రీజియన్ హెడ్ డాక్టర్ రామన్‌గుజ్రాల్ నైపుణ్య రథాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నైపుణ్య రథంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించి విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడారు.

## ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనాథ్ దేవిరెడ్డి



**రాజధాని వార్తలు, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్‌గా శ్రీనాథ్ దేవిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జర్నలిజం వృత్తిలో అపార అనుభవం ఉన్న శ్రీనాథ్ వైఎస్సార్ జిల్లా సింహాద్రిపురం మండలం కొవరంగుట్టపల్లి గ్రామ వాస్తవ్యులు. ఆంధ్రప్రభ ద్వారా 1978లో జర్నలిజం వృత్తిలో చేరిన శ్రీనాథ్ దాదాపు నాలుగు దశాబ్దాల పాటు కొనసాగారు. కడప జిల్లాలో పనిచేసినప్పుడు రాయలసీమ వెనుకబాటుకు సంబంధించి రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై 'సెవెన్ రోడ్స్ జంక్షన్' పేరుతో ఆయన రాసిన కాలమ్స్ విశేషప్రాచుర్యం పొందాయి. 1990వ దశకంలో ఆయన కొన్నేళ్లపాటు బీబీసీ రేడియోకు పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఏపీయూడబ్ల్యూజే) కడప జిల్లా అధ్యక్షుడిగా దాదాపు 24 సంవత్సరాలు పనిచేశారు. ఆ తర్వాత ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శిగా కూడా పనిచేశారు. శ్రీనాథ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహిత జర్నలిస్టు కూడా.

# ఐదేళ్ల జీతాన్ని విరాళంగా ప్రకటించిన ఎమ్మెల్యే ఆర్కే



**రాజధాని వార్తలు, అమరావతి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'కనెక్ట్ టు ఆంధ్రా' ఇచ్చిన పిలుపు మేరకు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి స్పందించారు. ఈ మేరకు తన ఐదేళ్ల ఎమ్మెల్యే జీతాన్ని 'కనెక్ట్ టు ఆంధ్రా'కు విరాళంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇదే విషయమై ఇప్పటికే అసెంబ్లీ కార్యదర్శి బాలక ృష్ణ చార్యులును కలిసి లేఖ అందజేసినట్లు తెలిపారు. వైఎస్ జగన్ అమ్మ ఒడి, నాడు-నేడు, నవరత్నాల అమలుకు ' కనెక్ట్ టు ఆంధ్రా పేరుతో ప్రజా భాగస్వామ్యాన్ని కోరడం మంచి విషయమని ఆర్కే పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవాసాంధ్రుల నుంచి వచ్చే సహాయం కొరకు ఏర్పాటు చేసిన 'కనెక్ట్ టూ ఆంధ్రా' వెబ్ పోర్టల్‌ను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.. సచివాలయంలోని తన కార్యాలయంలో ఈ వెబ్‌పోర్టల్‌ను సీఎం ప్రారంభించారు. దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రవాసాంధ్రుల నుంచి వచ్చే సహాయం కోసం ఈ వెబ్‌సైట్‌ను రూపొందించారు. దీనికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా, సీఎస్ వైస్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

## ప్రతిభ పురస్కారాలను యథావిధిగా అబ్దుల్ కలాం పేరు



**రాజధాని వార్తలు, విజయవాడ :**

- విద్యార్థులకు ఇచ్చే ప్రతిభ పురస్కారాలను యథావిధిగా అబ్దుల్ కలాం గారి పేరుతో ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఆదేశించడం అభినందనీయం. సీఎం గారి నిర్ణయం పట్ల ముస్లిం మత పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
- కొందరు అధికారులు అత్యుత్సాహంతో మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి పేరిట ఇస్తున్న పురస్కారాలను ఇక నుంచి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి గారి పేరుతో ప్రదానం చేయనున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.
- ఈ విషయం ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి తెలియదు. గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలిసిన వెంటనే స్పందించి నిన్న జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేయాలని, యథావిధిగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి పేరుతోనే ప్రతిభ పురస్కారాలు ప్రదానం చేస్తామని ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. తద్వారా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారిపై, ముస్లింల పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉన్న ప్రేమాభిమానాలు మరోసారి స్పష్టంగా తెలుస్తోంది.
- గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ముస్లిం సమాజం సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ విషయాన్ని రాద్ధాంతం చేసి రాజకీయంగా లబ్ధి పొందాలనుకునేవారి ఆటలు సాగవు. అటువంటి దుర్మార్గపు ఆలోచనలు చేసేవారికి ముస్లింలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారు.



## ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరిగా నీలం సహాని ?

# లక్ష్మీపార్వతికి కీలక పదవి

**రాజధాని వార్తలు, అమరావతి :** వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతికి కీలక పదవి దక్కింది. ఆమెను తెలుగు అకాడమీ చైర్‌పర్సన్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జేఎస్వీ ప్రసాద్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. లక్ష్మీ పార్వతి తెలుగు విశ్వవిద్యాలయంలో పీజీ చేశారు. 2000 సంవత్సరంలో ఆమె తెలుగు సాహిత్యంలో ఎమ్.



ఎ పూర్తి చేశారు.




**బిజినెస్ ఓవర్ బ్రేక్ ఫస్ట్ సంస్థ సభ్యులు విజయవాడలో కలిసిన సమావేశ చిత్రం**


## రాజధాని క్లాసిఫైడ్స్

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

మందడం
ఎస్.ఆర్.కె.గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ :90329 58580

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

ఐనవోలు
విఐటీ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

నూతక్కి
కొత్తపల్లి రామయ్య చారిట బుల్ ట్రస్ట్
నూతక్కి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

మంగళగిరి,
అరుణోదయ హెచ్.పి. గ్యాస్‌ఏజన్సీ హుస్సేన్ కట్ట వద్ద, 9848111905

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
ఫోన్:7893187172

విజయవాడ
న్యూఫేస్ క్లీనిక్
డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**సాగర్ బోర్ వెల్స్**
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీర్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683, 9652246869

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విజయవాడ
ఆంధ్ర హాస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
2 బెడ్ రూం అపార్‌మెంట్ అద్దెకు కలదు. కార్ పార్కింగ్ ఉంది.
ఫోన్ :9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ఈ ప్రకటనల లావాదేవిలతో వార్తా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
- మేనేజర్


ప్రకటనలకు సంప్రదించండి
9440662699





## విట్‌లో ప్రవేశాలు

**రాజధాని వార్తలు, అమరావతి :** వెల్లూరు ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో 2020 లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నిర్వహించే వెల్లూరు ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జాం అప్లికేషన్లు విడుదల చేసింది. ప్రవేశ పరీక్ష కోసం ఫిబ్రవరి 29, 2020 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ,దేశవ్యాప్తంగా అన్ని హెడ్ పోస్ట్ ఆఫీసుల్లో దరఖాస్తులు లభిస్తాయని అదే విధంగా ఆండ్రాయిడ్, లలో లభించే మా అప్లికేషన్ ద్వారా కానీ లేదా యూనివర్సిటీ వెబ్ సైట్ %ఒఒఒ.జటీ.ఖఒ.అఅ% లో కూడా అప్లై చేసుకోవచ్చని విఐటీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాధన్ చెప్పారు.






**రాజధాని వార్తలు, అమరావతి : అమరావతి ప్రాంతంలోని ఐనవోలు గ్రామ శివారులో గత ప్రభుత్వ కంట్రాక్టర్ సంస్థలు చేర్చిన ఇసుక కుప్పలు.(దాదాపు 2 వేల ట్రక్కులు) ప్రభుత్వ అనుమతితో స్థానికులు ఉపయోగించుకోవాలని ఒక ఆలోచన.**

## మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు.



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com